రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కర్నూలు కలెక్టరేట్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించినున్నట్లు కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

అర్జీల పరిష్కారానికి 'డయల్ 1100'

అధికారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకపోయినా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నెంబర్: 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారి అర్జీలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

నేడు ఐఐఐటీడీఎంలో స్నాతకోత్సవం

- 206 డిగ్రీలు ప్రదానం



కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మానుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం) 7వ స్నాతకోత్సవానికి సిద్ధమైంది. ఈ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఐఐఐటీడీఎం డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కృష్ణా సెమినార్ హాలులో జరిగే ఈ కార్యక్రమానికి ఇస్రో ఛైర్మన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ సెక్రటరీ డాక్టర్ వి.నారాయణ్ , కర్నూలు ఐఐఐటీ డీఎం ఛైర్మన్ పద్మశ్రీ ప్రొఫెసర్ దేశమానే విజయలక్ష్మి హాజరవుతున్నారు. ముఖ్యఅతిథుల చేతుల మీదుగా 206 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. ఇందులో 183 బ్యాచ్‌లర్ ఆఫ్ టెక్నాలజీ (బీటెక్) గ్రాడ్యుయేట్లు, 19 మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎంటెక్) పోస్టు గ్రాడ్యుయేట్లు, నలుగురు స్కాలర్లకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) ప్రదానం చేయనున్నట్లు డైరెక్టర్ బీఎస్ మూర్తి తెలిపారు.

మట్టి పరీక్షలతో భూసారం


- జేడీ వరలక్ష్మి

కర్నూలు అగ్రికల్చర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మట్టి పరీక్షలతో భూమి సారం ఎంతమేర ఉందో తెలుస్తుందని వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి తెలిపారు. భూసారం తెలిస్తే అనువైన పంటలు వేయడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతుల పొలాల్లో 22,880 మట్టి పరీక్షలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామని, ఇప్పటి దాకా 22,287 మట్టి పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు వివిధ రకాల పంటల సాగులో ఇష్టారీతిన రసాయన ఎరువులు వినియోగిస్తున్నారనీ, దీని వల్ల భూములు నిస్సారమై పంట ఉత్పత్తులు నాణ్యత కొరవడి గిట్టుబాటు ధర లభించదన్నారు. రైతుల పొలాల్లో ఏ ఎరువు ఎంత శాతంలో ఉందో కనిపెట్టి వారికి అవసరమైన మోతాదులో ఎరువులను వినియోగించాల్సిందిగా అవగాహన కల్పించేందుకు నిర్ణయించామన్నారు. రైతులకు ఇచ్చే భూసార కార్డుల ద్వారా పూర్తి వివరాలను తెలియజేస్తామన్నారు.

ప్రాచీన పద్ధతిలో పనులు షురూ

- శ్రీశైలంలో వేగంగా నిర్మాణాలు
- పనులు చేపడుతున్న పుణేకు చెందిన సంస్థ

7



రైల్వే వరాలు!

- పింక్‌బుక్ విడుదల చేసిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- ఉమ్మడి జిల్లా రైల్వే ప్రాజెక్టులకు భారీగా నిధులు
- రైల్వే కోచ్ పరిశ్రమకు రూ.540.14 కోట్లు
- మంత్రాలయం - కర్నూలు రైల్వేలైన్ రీసర్వేకు రూ.28 లక్షలు
- దూపాడు వద్ద అదనపు లైన్లు
- నంద్యాల - ఎర్రగుంట్ల రైలు మార్గం ఆధునికీకరణకు రూ.1,029 కోట్లు
- కర్నూలు సిటీ - దూపాడు మధ్య ఆర్‌ఓబీ నిర్మాణం
- వివిధ ప్రాజెక్టులకు రైల్వే బడ్జెట్-2025-26 కేటాయింపులు

కర్నూలు, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రైల్వే బడ్జెట్-2025-26 కేటాయింపుల వివరాలను రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రాజెక్టుల వారిగా నిధులు కేటాయింపులు చేసిన పింక్ బుక్‌ను విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు చేశారు. దశాబ్ద కాలంగా నిర్మాణం జరుగుతున్న రైల్వే కోచ్ పరిశ్రమకు ఈ బడ్జెట్‌లో రూ.540.12 కోట్లు కేటాయించారు. త్వరలోనే ప్రారంభం అవుతుందని అధికారులు అంటున్నారు. పెండింగ్ ఫైళ్ల మధ్యలో చేరిందని భావించిన మంత్రాలయం- కర్నూలు సిటీ రైల్వేలైన్ రీ-సర్వేకు నిధులు కేటాయింపులు చేయడంతో ఈ మార్గం మనుగడలోకి వచ్చింది. రైల్వే ట్రాఫిక్ దృష్ట్యా దూపాడు స్టేషన్‌లో అదనపు రెండు రైల్వే లైన్లు, కర్నూలు-దూపాడు మధ్య రోడ్ ఓవర్ బ్రిడ్జి, నంద్యాల-ఎర్రగుంట్ల రైల్వే మార్గం డంబ్లింగ్, విద్యుద్ధీకరణ కోసం రూ.1,029 కోట్లు, కర్నూలు, ఆదోని స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి కోసం నిధులు ఇచ్చారు. మొత్తంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బడ్జెట్ కేటాయింపుల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు సముచిత స్థానం కల్పించారు.

కర్నూలు రూరల్ మండలం పంచలింగాల సమీపంలో రైల్వే కోచ్ మిడ్ - లైఫ్ రిహాబిలిటేషన్ వర్క్ షాప్ (ఎంఎల్‌ఆర్)కు రూ.540.12కోట్లు కేటాయించారు. రాష్ట్ర విభజనకు ముందు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మంత్రివర్గంలో



కర్నూలు జిల్లా కేంద్రంలోని రైల్వే కోచ్ పరిశ్రమ



రైల్వే శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి నాడు కేం ద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ పరిశ్రమ తీసుకొచ్చారు. 2013-14లో రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం పొందింది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి రైల్వే కోచ్ పునరుద్ధరణ పరిశ్రమ ఇది. పంచాలింగాల గ్రామం దగ్గర 142 ఎకరాల్లో రూ.110 కోట్లతో నిర్మాణం చేపట్టారు. పదేళ్లుగా ఇక్కడ పనులు జరుతున్నాయి. ఇప్పటికే సుమారుగా రూ.350 కోట్లు ఖర్చుచేశారు. 85 శాతం పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరులో ప్రారంభించేలా రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ వర్క్‌షాప్ ప్రారంభమైతే మూడు వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. తాజాగా బడ్జెట్‌లో రూ.540.12 కోట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేటాయించడం కొసమెరుపు. సీఎం చంద్రబాబు డిల్లీకి వెళ్లి రైల్వే మంత్రిని క లసిన ప్రతిసారి ఈ పరిశ్రమ గు రించి చర్చించినట్లు సమాచారం. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఈ వర్క్‌షాప్‌లో పని చేసే ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది పిల్లల విద్యాభ్యాసం కోసం ఐదు ఎకరాల్లో కేంద్ర విద్యాలయం నిర్మాణం చేయాల్సి ఉంది.

మంత్రాలయం - కర్నూలు రైల్వే లైన్ రీ సర్వే నిధులు

మంత్రాలయం రోడ్ - కర్నూలు సిటీ మధ్య 110 కి.మీలు రైల్వేలైన్ రీ సర్వేకు రూ.28 లక్షలు కేటాయించారు. బుట్టదాఖలైన ఈ రైలు మార్గానికి మోక్షం లభించనుంది. ఈ రైలు మార్గం 55 ఏళ్ల స్వప్నం. 1970లో అప్పటి కర్నూలు ఎంపీ వై.గాది లింగన్నగౌడ్ తొలిసారిగా పార్లమెంట్‌లో గళమెత్తారు. పార్లమెంట్ మినిట్స్ బుక్‌లో కూడా నమోదైంది. ఆతరువాత 2003లో ఎంపీ కేఈ కృష్ణమూర్తి, ఉమ్మడి ఏపీ మంత్రి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ మోహన్‌రెడ్డి, నాటి రైల్వే బోర్డు సభ్యులు ఎర్రన్నాయుడు ద్వారా రైల్వే మంత్రి నితీశ్‌కుమార్‌ను కలసి విన్నవించారు. 2004 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో మంత్రాలయం-కర్నూలు రైల్వేలైన్‌కు సర్వేకు

మిగతా 7లో...



కర్నూలు రైల్వే స్టేషన్

రైతుల పొలాలను కాపాడాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ
- గనుల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

కర్నూలు అర్బన్, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఐరన్ ఓర్ లీజ్‌ను వెంటనే రద్దుచేసి రైతుల పొలాలను కాపాడాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని గనుల శాఖ కార్యాలయం ఎదుట ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి అధ్యక్షతన ధర్నా కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామంలో ఐరన్ ఓర్ మైనింగ్ లీజ్ తీసుకుని రైతుల పొలాలను నాశనం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. 150 మంది రైతులు అనేక సంవత్సరాలుగా వివిధ రకాల పంటలైన ఉల్లి, పత్తి, టమోటా, మొక్కజోన్న, బెండకాయ, మామిడి పంటలు అనే రకాల కూరగాయాలను పం డిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఐరన్ ఓర్ లారీలు తిరుగు తూ పంటలను నాశనం చేయడానికి పూనుకున్నారని ధ్వజమెత్తారు. అధికారుల దృష్టికి తీసుకువస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఐరన్ ఓర్ ఓనర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రంగస్వామి, జనార్ధన్, నాగరాజు, మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

- 24గంటల్లోనే కేసును ఛేదించిన రైల్వే పోలీసులు
- అభినందించిన రైల్వే డీఐజీ, ఎస్పీ

కర్నూలు క్రైం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును 24 గంటల్లోనే రైల్వే పోలీసులు ఛేదించారు. శుక్రవారం మధ్యాహ్నం రైల్వేస్టేషన్‌లో లక్ష్మి ప్రసూనాంబ అనే మహిళ మెడలో నుంచి గుర్తు తెలియని వ్యక్తి గొలుసు తెంపుకుని ఉడాయించాడు. కేసు నమోదు చేసుకున్న రైల్వేపోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రైల్వేస్టేషన్‌లో పట్టపగలే చైన్ స్నాచింగ్ జరగడంతో సీరియస్‌గా తీసుకున్న రైల్వేపోలీసులు సీసీ కెమెరాల ఆదారంగా నిందితులను గుర్తించారు. సీఐ శ్రీనాథరెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఐ బిందు మాధవి ఆధ్వర్యంలో రైల్వే పోలీసులు ఆటో నెంబరు ఆధారంగా నిందితులు ఉలిందకొండకు చెందిన దేశపోగు ఎల్లకృష్ణుడుగా గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి అపహరించిన 22 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. 24 గంటల్లో కేసు ను ఛేదించడంతో రైల్వే డీఐజీ సత్య ఏసుబాబు, ఎస్పీ రాహుల్‌మీనా. డీఎస్పీ హర్షిత రైల్వే పోలీసులను అభినందించారు.



పట్టుబడిన చైన్‌స్నాచర్

వర్షార్పణం..!

- కర్నూలు, ఆదోని మార్కెట్ యార్డుల్లో తడిచిన పంట ఉత్పత్తులు
- యార్డులకు రూ.20కోట్ల పైనే ఆదాయం
- కనీస వసతులు కరువు
- రైతులకు అపార నష్టం



కర్నూలు యార్డులో రూ.6 కోట్లు పెట్టి జంబోషెడ్డు నిర్మించినా నీటి పాలే

కర్నూలు అగ్రికల్చర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో 15 మార్కెట్ యార్డులు ఉన్నా.. రైతులు తెచ్చినా పంట ఉత్పత్తుల విక్రయాలు జరిగేది మాత్రం మూడే. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులో పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఈయార్డుల్లో రైతులు తెచ్చిన పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు దాదాపు రూ.20కోట్లు పైగానే సెస్సు రూపంలో ఆదా యం వస్తుంది. రైతులకు కనీస వసతులు కల్పించేందుకు మార్కె టింగ్ శాఖకు చేతులు రావడం లేదు.

వివిధ ప్రాంతాల నుంచి రైతులు..

కర్నూలు మార్కెట్ యార్డులో దాదాపు 22 రకాల పంటల ఉత్పత్తులను వివిధప్రాంతాల నుంచి రైతులు విక్రయానికి తెస్తున్నారు. వేరుశనగ, వాము, కందులు, మొక్కజొన్న, కొర్రలు పంట ఉత్పత్తులు ఇక్కడ విక్రయానికి వస్తున్నాయి. చిన్నపాటి వర్షం వస్తే చాలు పంట ఉత్పత్తులు తడిసి ముద్దవుతున్నాయి. ఇదే అదునుగా నాణ్యత లేదంటూ వ్యాపారులు తక్కువ ధరలకే కొనుగోలు చేస్తుండటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.



ఆదోని యార్డులో నీటిలో తడిసిన వేరుశనగ బస్తాలు

జంబో ప్లాట్‌ఫారంపై..

ఎన్నో సంవత్సరాల నుంచి పాడుబడిన ప్లాట్‌ఫారాన్ని పునఃనిర్మించాలని రైతులు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.6కోట్లు ఖర్చు పెట్టి జంబో ప్లాట్ ఫారాన్ని నిర్మించారు. ఈ జంబో ప్లాట్ ఫారం ఒక వైపు ఎత్తుగానే ఉన్నా.. ఇంకోవైపు రోడ్డుకంటే తగ్గుగానే ఉండటంతో నీళ్లన్నీ ప్లాట్‌ఫారం పైకి చేరి రైతులు తెచ్చిన పంట ఉత్పత్తులు తడిసిపోతున్నాయి. కాంట్రా క్టరుకు దాదాపు రూ.70లక్షల దాకా చెల్లించాల్సి ఉండటంతో అసంపూర్తి పనులను చేపట్టలేదు. కనీసం డ్రైనేజీ కాలువలనైనా ఏర్పాటు చేయాలని రైతులు ఏడాది నుంచి చెబుతూనే ఉన్నారు. మార్కెట్ కమిటీ అధికారులు తక్షణ అవసరాల కింద డ్రైనేజీ ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించారు. కాంట్రాక్టరుకు ఎంత న్చజెప్పినా పనులు చేయడం లేదని ఆ ఇంజనీరింగ్ అధికారులు తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉండిపోతున్నారు. ఆదోని వ్యవసాయ మార్కెట్‌లో వర్షం వస్తే ప్లాట్‌ఫారాలన్నీ నీటితో నిండిపోతున్నాయి. శనివారం ఆయార్డుల్లో ప్లాట్‌ఫారాలపై వచ్చిన వేరుశనగ బస్తాలు నీటిలో తడిసి రైతులకు అపార నష్టం జరిగింది. రెండేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నా ప్లాట్‌ఫారాల ఎత్తు పెంచి రైతుల పంట ఉత్పత్తులను కాపాడేందుకు నిధుల కోసం అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నారు.

జగన్‌కు మతిభ్రమించింది

- ఆయనపై దేశద్రోహం కింద చర్యలు తీసుకోవాలి
- కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు అర్బన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్‌కు మతి భ్రమించి మాట్లాడుతున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు ఉండడు అని చెబుతున్న మాటల్లో ఏదో కుట్ర దాగి ఉందన్నారు. జగన్ చరిత్ర అంతా హత్యా రాజకీయాలేనని, స్వయాన చిన్నాన్నను చంపిచిన జగన్ హత్యా రాజకీయాలకు ఆజ్యం పోశాడన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసిన సిగ్గు రాలేదా? అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. జగన్‌తో పాటు మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని, రోజాలాంటి వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకపోతే ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజల సొమ్ము దోచుకున్న శనిగ్రహం లాంటి జగన్‌ను రాష్ట్రం నుంచి ప్రజలు పంపించాలని కోరుతున్నారన్నారు. మద్యం, గంజాయి, ఇసుక అక్రమ కేసుల్లో ఉన్న జగన్‌ను జైలుకు పంపిస్తే ప్రజలు సంతోషిస్తారన్నారు. మంత్రి నారా లోకేశ్ ప్రజల్లోకి అభివృద్ధి, సంక్షేమం పేరుతో దూసుకుపోతుంటే, జగన్ అర్థంలేని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీకి రాని జగన్ ఎమ్మెల్యేగా అనర్హుడని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అవినీతితో ప్రజా సొమ్మును దోచుకున్న జగన్‌పై దేశద్రోహం కింద కేంద్ర ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణం కలుషితం

- భవిష్యత్తు తరాలకు ప్రమాదం
- రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే
- ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా



మాట్లాడుతున్న రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే

కోడుమూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ పర్యావరణాన్ని కలుషితం చేస్తోందని రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 'స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర' నిర్వహించారు. ముందుగా ర్యాలీ, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పి. రంజిత్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంతిలాల్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల భవిష్యత్తు తరాల పిల్లలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి సుమారు 200 నుంచి మూడు వందల సంవత్సరాలు పడుతుందన్నారు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోయాయని అన్నారు. ప్లాస్టిక్‌ను అంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలి. ప్లాస్టిక్ నియంత్రణకు అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్లాస్టిక్ అంతంపై అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. కోడుమూరులో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు సర్పంచు భాగ్యరత్న, జడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ రూతమ్మ గైర్హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు లేకుండానే అధికారులే ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆర్డీవో సందీప్‌కుమార్, డీపీవో భాస్కర్, డీఎల్‌పీవో లక్ష్మీ, ఎంపీడీవో రాముడు, తహసీల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ పాల్గొన్నారు.


ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం

- డీఆర్వో వెంకటనారాయణమ్మ
- ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ



ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

కర్నూలు కలెక్టరేట్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) వెంకటనారాయణమ్మ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'లో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ పర్యావరణానికి కీడు చేసే చర్యల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించి, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శివరాముడు, డిప్యూటీ తహసీల్దార్ జలాల్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నల్లమల అడవిలో ప్రకృతి అందాలను తిలకిస్తున్న ప్రయాణికులు



బ్రిటీషు వారు నిర్మించిన రైల్వే దిమ్మెలు నేటికీ పదిలంగా ఉన్న దృశ్యం



పొగమంచులో వెళ్తున్న గూడ్స్ రైలు

నల్లమల సోయగం.. మధురమైన ప్రయాణం..!

నల్లమల సోయగాలు వర్ణనాతీతం. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రయాణం ఓ మధురమైన అనుభూతి. నల్లమలను కప్పేసిన పొగమంచు, ఎత్తయిన కొండలు, కొండల మీద పచ్చని వృక్షాలు ఉన్నాయి. వందల ఏళ్ల క్రితం బ్రిటీషు వారు నిర్మించిన రైల్వే వంతెన దిమ్మెలు నేటికీ పదిలంగా దర్శనమిస్తున్నాయి. రుద్రవరం ఫారెస్టు సబ్ డివిజన్‌లోని చెలిమ రేంజ్‌లోని నంద్యాల - ఒంగోలు రహదారిలో సుమారు 18 కిమీ అటవీ ప్రయాణం ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. ఒంపుసొంపుల రహదారి, పరిఢవిల్లుతున్న పచ్చదనం మధ్య జర్నీ చేస్తే మైమరిచిపోవాల్సిందే. ఎత్తయిన కొండల మధ్య పచ్చని వృక్షాలతో రైల్వే పట్టాలు ఉన్నాయి. అటు రైల్వే, ఇటు రోడ్డు ప్రయాణికులకు నల్లమల శోభ ఆహ్లాదానిస్తోంది. జలపాతాలు, అరుదైన పక్షులు, వన్యప్రాణులు దర్శనంతో ప్రయాణం సాగుతోంది. టూరిస్టులను పచ్చదనం ఆకట్టుకుంటుంది. ఈ ముగ్ధ మనోహర దృశ్యాలను శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో బంధించింది.

● రుద్రవరం, ఆంధ్రజ్యోతి



నంద్యాల - ఒంగోలు జాతీయ రహదారిలో పచ్చదనం పందిరి ఇలా..

పత్తికొండలో జిల్లా అధికారుల దాడులు

పెట్రోలు బంకు, దుకాణాల తనిఖీ..



పెట్రోలు బంకులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

పత్తికొండ టౌన్, జూలై19(ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం జిల్లా అధికారులు పెట్రోలు బంకు, దుకాణాలు, వాటర్ ప్లాంట్స్, కూరగాయల షాపులు, హోటళ్లు, ఆసుపత్రులు, డాబాలపై దాడులు నిర్వహించారు. ఆర్డీవో భరత్ నాయక్‌తో కలిసి డీఎస్‌వో రఘువీర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్, లీగల్ మెట్రాలజీ అధికారి తనిఖీలు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే లైసెన్సులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఫుడ్ లైసెన్స్‌తో పాటు ఇతర సర్టిఫికెట్లను కలిగి ఉండాలన్నారు. కల్తీలేని నాణ్యమైన ఆహారాన్ని అందించాలని హోటళ్లు, డాబా యజమానులకు సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు, పలు శాఖల అధికారులు ఉన్నారు. కాగా అధికారులు వస్తారన్న సమాచారంతో పలు వ్యాపారులు దుకాణాలను మూసివేశారు.

ప్రాచీన పద్ధతిలో పనులు షురూ

● శ్రీశైలంలో వేగంగా నిర్మాణాలు

● పనులు చేపడుతున్న పుణేకు చెందిన సంస్థ



పురాతన పద్ధతిలో మిశ్రమాన్ని తయారు చేస్తున్న కార్మికులు

నంద్యాల, జూలై 19 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఆలయాలతో పాటు ప్రాంగణంలోని పరివార ఆలయాల్లో పలు పైకప్పు.. లీకేజీ మరమ్మతు పనుల కోసం ఆలయ అధికారులు సిద్ధమయ్యారు. భారతీయ ప్రాచీన నిర్మాణ పద్ధతులను అనుసరించి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు, అర్చకులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆ పనులను ఆలయ అధికారులు పూణేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్ట్ ప్రతినిధులను కోరారు. దీంతో గత ఏడాది అక్టోబరు 2న ఆ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. దీంతో సుమారు రూ.3 కోట్లతో పనులు చేయాలని సదరు ట్రస్ట్ ప్రతినిధులు స్వచ్ఛందంగా ప్రాచీన పద్ధతుల్లో పనులు చేయడానికి ముందుకు వచ్చారు. ఆ సంస్థ గతంలో పలు దేవాలయాల్లో ఈ తరహా పనులు చేసిన విషయం తెలిసిందే. శ్రీశైలంలోని లడ్డుపోటు మండపం, సహస్ర దీపారాధన మండపం, లడ్డుపోటు దేవాలయం వెనుక, వీర శిరోమండపం తదితర మండపాలు పరంగా.. 3,17,988 చదరపు విస్తీర్ణం కలిగిన సదరు ఆలయాల్లో పనులు చేసేందుకు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒప్పందం కుదుర్చుకుంది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది మార్చి నుంచి పనులు ప్రారంభించారు.

ప్రాచీన పద్ధతిలో..

వేల సంవత్సరాల కిందట జరిగిన ప్రాచీన పద్ధతిని అనుసరించి మిశ్రమాన్ని చేసి నిర్మాణాలను సదరు ట్రస్ట్ శ్రీశైలంలో పనులను చేపట్టింది. ఎప్పటికప్పుడు వేగవంతంగా పనులు సాగుతున్నాయి. కరక్కాయపొడి, సున్నం, బెల్లం, కాల్చిన మట్టి, ఇటుక ముక్కలు, ఇటుకల పొడితో పాటు అరబ్ దేశాల నుంచి దిగుమతి చేసుకున్న బంకను వాడుతున్నారు. ఈ మిశ్రమాన్ని కలిసి వేర్వేరుగా పురాతన పద్ధతుల్లో కొన్ని రోజుల పాటు నానబెట్టి మిశ్రమం సిద్ధం చేసి పనులు చేస్తున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులు బాధ్యతగా మెలగాలి

● ప్రభుత్వ సాంకేతిక సలహాదారు కన్నయ్యనాయుడు



మాట్లాడుతున్న రాష్ట్ర సాంకేతిక సలహాదారు కన్నయ్యనాయుడు

పాణ్యం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజంపై నైతిక బాధ్యతతో మెలగాలని రాష్ట్ర సాంకేతిక సలహాదారు ఎన్.కన్నయ్యనాయుడు పేర్కొన్నారు. 'డ్యాంలు, రిజర్వాయర్‌ల నిర్వహణ, భద్రత సుస్థిరతలో నిర్మాణ ఇంజనీర్ల బాధ్యత' అనే అంశంపై ఆర్జీఎం సివిల్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కన్నయ్యనాయుడు మాట్లాడుతూ జాతీయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, ప్రాజెక్టులలో ప్రధాన ఇంజనీరింగ్ శాఖలు, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యతను తెలిపారు. సమాజం పట్ల ఇంజనీరింగ్ విద్యార్థులు నైతిక, సామాజిక బాధ్యత వహించాలన్నారు. ఈ ఫౌండేషన్ బ్రాంచ్‌లలో అడ్మిషన్లు తగ్గడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తుంగభద్ర డ్యాం వద్ద గేటు విఫలంతో ఏడు రోజుల్లో గేట్లు ఏర్పాటు చేసి సాగునీరు, తాగునీరు, వృథాను కాపాడామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం సాగునీటి ప్రాజెక్టుల్లో గేట్లు ఏర్పాటు చేయడంలో ప్రసిద్ధిగాంచిన కన్నయ్యనాయుడు తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన క్రస్టు గేటు స్థానంలో కేవలం వారం రోజుల్లో స్టాఫ్‌లాగ్ ఏర్పాటు చేసి హీరో ఆఫ్ తుంగభద్ర అనే పేరు సంపాదించారన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, సోమశిల, జూరాల, ప్రియదర్శిని ఆనకట్టల గేట్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా ప్రకాశం బ్యారేజీ గేటు నీటిమట్టం తగ్గించకుండానే మరమ్మతు చేపట్టడం ఆయన ఘనత అని కొనియాడారు. కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతిరాముడు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ అశోక్‌కుమార్, రామిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, సుధీర్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



చెరువును తలపిస్తున్న రైతు బజారు



తడిసిన వేరుశనగ బస్తాలు



వర్షానికి మునిగిన రైతు బజార్

భారీ వర్షం

● ఆదోని మార్కెట్ యార్డులో తడిసిన వేరుశనగ

● చెరువును తలపిస్తున్న రైతు బజార్

● జలమయమైన ప్రధాన రహదారులు

● డ్రైనేజీలు సరిగా లేక పొంగిపొర్లిన మురుగు

● ఇబ్బందులు పడ్డ పట్టణ వాసులు



జలమయమైన మునిసిపల్ మెయిన్ రోడ్డు

ఆదోని అగ్రికల్చర్, జూలై19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం మధ్యాహ్నం సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది. వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు తెచ్చిన వేరుశనగ దిగుబడులు వర్షానికి తడిసిపోయాయి. రైతులు గ్రామాల నుండి విక్రయానికి తెచ్చిన వేరుశనగ బస్తాలను ఆరుబయట ప్లాట్‌ఫారం పై టెండర్ కోసం కుప్పలుగా పోశారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో రైతులు దుకాణ యజమానులతో మాట్లాడి మార్కెట్ యార్డు కార్యాలయంలో ఉన్న తార్పాలను తెచ్చి కప్పుకున్నారు. వేరుశనగ ఇప్పుడిప్పుడే చేతికందడంతో విక్రయానికి భారీగా తీసుకొస్తున్నారు. 2700 పైగా వేరుశనగ బస్తాలు రావడంతో తార్పాళ్లు అధికంగా లేకపోవడంతో కొంత మంది రైతులు అలాగే వదిలేయడంతో నష్టపోయారు. వేరుశనగ తడిచిపోవడంతో నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్‌లో వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. కూరగాయలు అమ్మే రైతులు వినియోగదారులు వర్షపు నీరు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో ప్రధాన రహదారులు జలమయమ య్యాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. మునిసిపల్ మెయిన్ రోడ్డులోని శ్రీనివాస భవన్ ఎదురుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి మోకాళ్ల లోతు వర్షపు నీరు చేరాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. డ్రైనేజీలు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పొంగిపొర్లాయి.

జాతీయ బాక్సింగ్ పోటీలకు పొన్నాపురం విద్యార్థిని

● అభినందించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

నంద్యాల హాస్పిటల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు పొన్నాపురం జడ్పీహెచ్‌ఎస్ పదో తరగతి విద్యార్థిని సుప్రియ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఐజయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 12నుంచి 14వ తేదీ వరకు విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో సుప్రియ బంగారు పతకం సాధించిందన్నారు. ఆగస్టులో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటుందని అన్నారు. విద్యార్థిని సుప్రియ, పిజికల్ డైరెక్టర్ టీహెచ్ విశ్వనాథ్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులు, సరోజ, గంగాధర్, రమణ, రసూల్‌బీ ప్రత్యేకంగా అభినందించారు. సుప్రియ జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

అనుమతులు రద్దు చేయాల్సిందే..!

● మైనింగ్ అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు

● దాదపు అరగంట పాటు రోడ్డుపై బైఠాయింపు

● మైనింగ్ లీజు రద్దుకు కలెక్టర్‌కు నివేదిస్తాం

● మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవిచంద్



అధికారుల వాహనాన్ని అడ్డుకుని నిరసన తెలుపుతున్న గ్రామస్థులు



కొండల్లో మైనింగ్‌ను పరిశీలిస్తున్న మైనింగ్ అధికారులు

ఆలూరు, జూలై19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన మైనింగ్ అనుమతులు రద్దు చేయాల్సిందేనని గ్రామస్థులు పట్టుబట్టారు. శనివారం పరిశీలనకు వచ్చిన జిల్లా మైనింగ్ అధికారులను గ్రామంలోకి రాకుండా పెద్దఎత్తున గ్రామస్థులు అడ్డుకున్నారు. దాదాపు అరగంట పాటు రోడ్డుపై బైఠా యించారు. అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా అంగీకరించ లేదు. గ్రామపెద్దలు వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇవ్వాలన్నారు. 2018లో ఇదే ప్రాంతంలో మైనింగ్ బ్లాస్టింగ్‌తో భారీ ప్రాణనష్టం జరిగిందని, ఇప్పుడు అనుమతులు ఎలా ఇస్తారని ఆగ్రహించారు. బ్లాస్టింగ్ జరిగితే ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని, వెంటనే అనుమతులు రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. మైనింగ్‌కు అనుమతులు ఇచ్చిన కొండ ప్రాంతాన్ని జిల్లా మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవిచంద్, ఆర్ఐ బసవన్నగౌడ్ కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసిన గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రవిచంద్ విలేకరులతో మాట్లాడారు. 2005లో ఈప్రాంతంలో రెవెన్యూ అధికారు లు నో అబ్జెక్షన్ ఇవ్వడంత్తో 2021లో శాంత శేఖర్ అనే వారి పేరు మీదుగా ప్రభుత్వం మైనింగ్‌కు అనుమతులిచ్చిందని గ్రామస్థులు కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చారన్నారు. మైనింగ్‌తో ప్రజలకు ఇబ్బందులుంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. ఇక్కడ ప్రజల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని బ్లాస్టింగ్ జరగకుండా చూస్తామన్నారు. మైనింగ్ లీజు రద్దుకు సంబంధించి కలెక్టర్‌కు నివేదిక ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

రైల్వే వరాలు..!

(5వ పేజీ తరువాయి)



నిధులు కేటాయించారు. రూ.165 కోట్లు అవసరమని ప్రస్తావించారు. మంత్రాలయం రోడ్ (తుంగభద్ర), మాధవరం, మంత్రాలయం, ఇబ్రహింపురం, నందవరం, ఎమ్మిగనూరు, గోనేగండ్ల, కోడుమూరు, గూడూరు, నాగులాపురం, పెద్దకొట్టాల, దూపాడు స్టేషన్ వరకు 110.700 కి.మీలు రైలుమార్గం నిర్మాణం కోసం సర్వే చేసి దక్షిణ మధ్య రైల్వే శాఖకు నివేదిక పంపారు. 14 రైల్వేస్టేసన్లు, 22 మలుపులతో రూట్‌మ్యాప్ తయారు చేశారు. 2010లో అప్పటి రైల్వే మంత్రి మమత బెనర్జీ పచ్చజెండా ఊపుతూ బడ్జెట్‌లో రూ.10 కోట్లు కేటాయించారు. ఆ తరువాత పాలకుల నిర్లక్ష్యం, ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టిగా ప్రయత్నాలు చేయకపోవడంతో మరుగున పడింది. తాజాగా రీ సర్వేకు రూ.28 లక్షలు కేటాయించడంతో రైల్వేలైన్ నిర్మాణంపై మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

అమృత్ స్టేషన్లకు మహర్దశ

కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద రూ.42.6 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టారు. 2023 ఆగస్టు 5న ప్రధాని మోదీ వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. వెంకటరమణ కాలనీ వైపు రెండవ ప్రధాన ప్రవేశ ద్వారం (సెకండ్ ఎంట్రీ గేట్) నిర్మాణం. పార్కింగ్, రైల్వే బుకింగ్ కౌంటర్, తూర్పు వైపున ప్రస్తుత ప్రధాన ద్వారం ముఖచిత్రం పూర్తిస్థాయిలో నవీకరణ, సుందరీకరణ, తూర్పు, పడమర ద్వారాలు కలుపుతూ ఫుట్ ఓవర్ బిడ్జి.. వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయి. అలాగే ఆదోని రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు సైతం సాగుతున్నాయి. తాజాగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయడంతో గడువులో పనులు పూర్తయ్యే అవకాశం ఉందని రైల్వే అధికారులు అంటున్నారు. అలాగే.. గుంతకల్లు - గంటూరు వయా డోన్, నంద్యాల రైల్వే డబ్లింగ్, విద్యుద్ధీకరణ (401.77 కి.మీలు) పనులకు రూ.1,944.97 కోట్లు, అకోలా - డోన్ వయా మహబూబ్‌నగర్, కర్నూలు (626 కి.మీలు) డబ్లింగ్, విద్యుద్ధీకరణ పనులకు రూ.4,686.09 కోట్లు కేటాయించారు. ఈ రెండు ప్రాజెక్టు పనులు ఉమ్మడి జిల్లాలో కొంత భాగం జరుగునున్నాయి.

● ఉమ్మడి జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపుల వివరాలు (రూ.కోట్లల్లో)

రైల్వే ప్రాజెక్టు	2025-26 బడ్జెట్
కర్నూలు రైల్వే కోచ్ మిడ్ లైఫ్ రిహాబిలిటేషన్ వర్క్ షాప్	540.14
నంద్యాల - ఎర్రగుంట్ల (126 కి.మీలు)	1,029
గుంతకలు వెస్ట్ - మల్లప్పగేట్ బైపాస్ లైన్	293.30
గుంతకల్లు వెస్ట్ - నంచర్ల స్టేషన్	164.58
మంత్రాలయం - మటమారి డౌన్ లైన్	440
దూపాడు స్టేషన్ రెండు అదనపు రైల్వే లైన్లు	14.57
డోన్-బోగోలు, డోన్-మల్కాలపురం మధ్య రోడ్ లెవల్ బిడ్జిలు	19.45
కర్నూలు సిటీ - దూపాడు మధ్య 144 రోడ్ క్రాస్ బిడ్జి	20.35

పొంచి ఉన్న ప్రమాదం

● విద్యుత్ స్తంభాలను అల్లుకున్న చెట్ల తీగలు
● తరచూ కరెంటు సరఫరాలో అంతరాయం


జేసీ బంగ్లాకు సమీపంలో విద్యుత్ స్తంభానికి చుట్టుకున్న చెట్ల తీగలు

కల్లూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): నగరంలోని విద్యుత్‌శాఖలో నిర్లక్ష్యం గూడు కట్టుకుంది. నగరంలో ఎక్కడ చూసినా విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చెట్లకొమ్మలు, ఆకుతీగలు అలుముకున్నాయి. అసలే వర్షాకాలం.. చిన్నగాలి వీస్తే చాలు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి గంటల తరబడి కరెంట్ పోతుందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో లైన్ల మరమ్మతులు, చెట్లకొమ్మలు తొలగించేలా ప్రతి నెలా రెండో శనివారం మెయింటెనెన్స్ పేరుతో పనులు చేపట్టినా, ప్రతిరోజూ కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు, సిబ్బందికి ఫోన్లు చేసినా సరైన సమాధానం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో విద్యుత్ శాఖ అధికారులు ఫోన్లు తీయకపోవడంతో నేరుగా ఆశాఖ ఎస్ఈకి ఫోన్లు చేయాల్సి వస్తుందన్నారు. అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.


బి.క్యాంపు సెక్షన్ కార్యాలయం సమీపంలో విద్యుత్ స్తంభానికి అల్లుకున్న చెట్ల తీగలు

ప్రోటోకాల్ వర్తించదా?

● ఎంపీడీవోను నిలదీసిన టీడీపీ నాయకులు
● ఇది పార్టీ కార్యక్రమం కాదు: ఎంపీడీవో


ఎంపీడీవోను నిలదీస్తున్న టీడీపీ నాయకులు

కోడుమూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' వేదికపైకి తమను ఎందుకు పిలవలేదని, ప్రోటోకాల్ వర్తించదా? అని టీడీపీ నాయకులు ప్రశ్నించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' నిర్వహించారు. వేదికపైకి తమను ఎందుకు పిలవలేదని టీడీపీ మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు ఎంపీడీవో రాముడును నిలదీశారు. సీఎం వస్తేనే ప్రోటోకాల్‌లో భాగంగా తమను వేదికపైకి పిలుస్తారన్నారు. కార్యక్రమంలోని ఫ్లెక్సీపైన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీబీ చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఫొటోలు లేకుండా కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తారన్నారు. ఎంపీడీవో స్పందిస్తూ ఇది పార్టీ కార్యక్రమం కాదని, ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను మాత్రమే వేదికపైకి ఆహ్వానిస్తామని చెప్పారు. ఫ్లెక్సీ విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము అనుసరించామని చెప్పారు. టీడీపీ నాయకుల వ్యవహారంపై ఎంపీడీవో అసంతృప్తి వ్యక్తం చేశారు.

కాల్వబుగ్గ ఆలయాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతాం

ఓర్వకల్లు, జూలై 19(ఆంధ్రజ్యోతి): కాల్వబుగ్గ రామేశ్వరస్వామి ఆలయాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాల్వబుగ్గలో రామేశ్వరస్వామి ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ పూజలు చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కాల్వబుగ్గలో టీడీపీ కార్యకర్త తెలుగు నాగతి రుపతి ప్రమాదంలో కోలుకోలేక మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వారు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డీఈ నాగిరెడ్డి, ఏఈ సురేంద్రనాథ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి, కాల్వబుగ్గ మాజీ చైర్మన్లు చంద్రపెద్దస్వామి, జీకే సుధాకర్, నాయకులు కాటినేని నారాయణ, గొల్ల నాగరాజు, వడ్డె నారాయణ, కాకి దేవేంద్ర, వేణు పాల్గొన్నారు.

పేద కుటుంబాలను ఆదుకోవడమే పీ-4 లక్ష్యం

ఓర్వకల్లు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే పీ-4 లక్ష్యమని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. శనివారం ఓర్వకల్లులోని రచ్చకట్ట వద్ద బంగారు కుటుంబం గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు పంచాయతీ కార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పేద కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవిందరెడ్డి, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు

కర్నూలు న్యూసిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధి ప్రతిపాదనలున రూపొందించాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్‌ఐసీ, మున్సిపల్ ఉద్యోగుల కాలనీలతోపాటు ప్రేమ్‌నగర్ కాలనీల్లోని పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, డీఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు న్యూసిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): స్థానిక నేతాజీ నగర్ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు కోరారు. శనివారం నగర పాలక కార్యాలయంలో కమిషనర్ విశ్వనాథ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అలివేలు మాట్లాడుతూ మహిళల మరుగుదొడ్లు, డ్రైనేజీని తక్షణమే శుభ్రం చేయాలన్నారు. శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తగా ట్యాంకును నిర్మించాలన్నారు. కార్యక్రమలో కోశాధికారి సుజాత, పాతబస్తీ కార్యదర్శి బి.పద్మ, అమీనా, కమ్రూన్, విజయలక్ష్మి, వేణి పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వం: కాటసాని



హుశేనాపురంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

ఓర్వకల్లు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసగిస్తుందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని హుసేనాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, గడేకారి వెంగన్న, నాగతిరుపాలు, రంగనాథగౌడు, మోహన్ రెడ్డి, గోపా రమణారెడ్డి, పాల మధు, చిన్న, యువరాజు, శరత్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కల్లూరు: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 37వ వార్డులో ఆయన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్ర మంలో కార్పొరేటర్లు గాజుల శ్వేతారెడ్డి, దండు లక్ష్మీకాంతరెడ్డి, ఇప్పల సత్యనారాయణ, సుదర్శన్‌రెడ్డి, షరీఫ్, ఖాదర్ బాషా, ఇసాక్ బాషా పాల్గొన్నారు.

టీడీపీ ఏడాది పాలనలో అన్నీ స్కాములే: వైసీపీ


మాట్లాడుతున్న సతీష్

కర్నూలు రూరల్ జూలై 19(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఏడాది పాలనలో అన్నీ స్కాములేనని వైసీపీ కోడుమూరు నియోజకవర్గ సమన్వకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్ విమర్శించారు. శనివారం ఆయన వైసీపీ కార్యాలయంలో కర్నూలు మండల వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సతీష్ మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అందడం లేదని, చాలా మందికి తల్లికి వందనం డబ్బులు నేటికి కూడా ఖాతాలో జమ చేయలేదని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పేరపోగు మోహన్ బాబు, జడ్పీటీసీ ప్రసన్నకుమార్, వైస్ ఎంపీపీ నెహమ్యా, ఆదాం, భాస్కర్, వెంకటేశ్వరరెడ్డి, వాసు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆయకట్టుకు సాగునీరు

కోడుమూరు రూరల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఎల్లెల్సీ ఆయకట్టు పరిధిలో కోడుమూరు సెక్షన్‌కు శనివారం సాగునీరు విడుదలైంది. ఈ మేరకు 4/7 వద్ద డీసీ చైర్మన్ కున్నూరు చంద్రశేఖర్, ఎల్లెల్సీ డీఈ సుబ్బరాయుడు సాగు జలాలకు టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు. జలహారతి ఇచ్చారు. డీసీ చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సహకారంతో సాగునీరు విడుదలైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఈలు దుర్గాభవాని, లక్ష్మన్న, సూర్యప్రకాష్, డబ్ల్యూయూఏ ప్రెసిడెంట్లు వెంకటేశ్ నాయుడు, శంకర్, టీడీపీ నాయకులు మధుసూదన్ నాయుడు, మదన్, గిడ్డయ్య, రైతులు పాల్గొన్నారు.

హామీల అమలుకు చంద్రబాబు కృషి

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి


నన్నూరులో కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

ఓర్వకల్లు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుకు సీఎం చంద్రబాబు కృషి చేయడం అభినందనీయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నన్నూరు గ్రామంలో 'సుపరిపాలన తొలి అడుగు'లో భాగంగా ఎమ్మెల్యే, పాణ్యం నియోజవర్గ అబ్జర్వర్ అదెన్న, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సీనియర్ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, నాయకులు ఖాజామియా, విజయుడు, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే దస్తగిరి


నిడ్జూరులో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దస్తగిరి

కర్నూలు రూరల్: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు మండలం నిడ్జూరు గ్రామంలో శనివారం సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్‌రెడ్డి, బండారు పద్మ పాల్గొన్నారు.

గూడూరు: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండల తెలుగు యువత అధ్యక్షుడు సుమన్ బాబు అన్నారు. శనివారం మండలంలోని ఆర్ కానాపురం గ్రామంలో 'సుపరిపాలన తొలి అడుగు'లో పాల్గొన్న సుమన్ బాబు స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమం పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మునిస్వామి, టీడీపీ నాయకుడు మన్యం కొండ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు: కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తుందని టీడీపీ అధ్యక్షుడు మండల జె సురేష్ అన్నారు. శనివారం గూడూరు మండలంలోని పోన్నకల్ గ్రామంలో 'సుపరిపాలన తొలి అడుగు'లో భాగం గా సురేష్, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

ఎలాంటి అవకతవకలు లేవు

జీజీహెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రీబాయి


మాట్లాడుతున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): నర్సింగ్ డ్యూటీ రోస్టర్‌లో ఎలాంటి అవకతవకలు జరగలేదని కర్నూలు జీజీహెచ్ నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్‌పీ సావిత్రీబాయి తెలిపారు. శనివారం నర్సింగ్ సూపరింటెండెంట్ ఆఫీసులో ఆమె నర్సింగ్ సిబ్బందితో కలిసి మాట్లాడారు. ఇన్‌ఫెక్షన్ కంట్రోల్‌లో పనిచేస్తున్న నర్సులకు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నైట్ డ్యూటీల నుంచి మినహాయింపు ఇచ్చామన్నారు. దివ్యాంగులు, క్యాన్సర్ బాధిత నర్సింగ్ సిబ్బందికి లైట్ వార్డులు, ఓపీలు తక్కువ ఉన్న చోట వేశామన్నారు. డీఎంఈ నిబంధనల ప్రకారం నర్సింగ్ సిబ్బందికి అన్ని వార్డులకు డ్యూటీ రోస్టర్ వేస్తున్నట్లు తెలిపారు. కొందరు నర్సులు బయటి వ్యక్తులతో కలిసి హాస్పిటల్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని సమావేశంలో పాల్గొన్న నర్సింగ్ సిబ్బంది తెలిపారు. హెడ్ నర్సులు పి.లీలారాణి, స్టాఫ్ నర్సులు యుఎం శాంతిలత, జి.శాంతమ్మ, డి.మంజులదేవి, ఎం.సత్యవతమ్మ, మునిపాటి లీలమ్మ, బి.సుశీల, ఎం.సుశీల పాల్గొన్నారు.

విచారణ బయటి అధికారులతో జరిపించండి: నర్సింగ్ డ్యూటీ రోస్టర్‌పై కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేశామని, దీనిపై హాస్పిటల్ అధికారులు విచారణకు బయటి శాఖల అధికారులతో విచారణ జరిపించాలని కర్నూలు జీజీహెచ్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు బోయ రామాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారణను డిప్యూటీ కలెక్టర్‌తో కాకుండా విజిలెన్స్ అధికారులతో గానీ, బయటి అధికారులతో జరిపించాలని పేర్కొన్నారు.

గీతాంజలిలో ల్యాంప్ లైటింగ్ ఉత్సవ్



నర్సింగ్ విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న పెరుగు విజయవర్ధన్

కర్నూలు హాస్పిటల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): నగరంలోని గాయత్రీ ఎస్టేట్‌లో ఉన్న గీతాంజలి నర్సింగ్ కాలేజీలో శనివారం రాత్రి 2024-25 బ్యాచ్‌కు చెందిన బీఎస్సీ నర్సింగ్, పీబీ బీఎస్సీ నర్సింగ్, ఎంఎస్ నర్సింగ్ విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా కాలేజీ అధినేత పెరుగు విజయవర్ధన్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. నర్సింగ్ విద్యార్థులు రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం 80 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ వసంత కుమారి, అధ్యాపకులు సంధ్య, స్వప్న, ఉషా, సురేఖ, పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే

కల్లూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): కల్లూరు అర్బన్ వార్డుల్లోని కాలనీలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శనివారం 19,20,21 వార్డుల్లో రూ.1.42 కోట్లతో అభివృద్ధి పనులకు నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, నాగిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కలుషిత నీటితో విషజ్వరాలు

సి.బెళగల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): కలుషిత నీరు తాగడం వలన గ్రామస్థులు విషజ్వరాల బారిన పడుతున్నారని జడ్పీ సీఈవో నాసరరెడ్డి అన్నారు. మండలంలోని ముడుమాలలో గతవారం రోజుల నుంచి గ్రామస్థులంతా జ్వరాల బారిన పడడంతో ఆయన గ్రామాన్ని శనివారం సందర్శించారు. జడ్పీ సీఈవో వెంట ఎంపీడీవో రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, వైద్యసిబ్బంది ఉన్నారు.

పచ్చదనంతోనే మనుగడ సాధ్యం

కర్నూలు అర్బన్, జూలై 19(ఆంధ్రజ్యోతి): పచ్చదనంతోనే మానవ మనుగడ సాధ్యమని ఉపకులపతి వి.వెంకట బసవరావు అన్నారు. శనివారం రాయలసీమ యూనివర్సిటీ(ఆర్‌యూ)లో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ దివస్‌లో భాగంగా పచ్చదనం.. పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. వర్సిటీలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం సమన్వయంతో పాత లైబ్రరీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రాంగణంలో అధికారులు మొక్కలు నాటారు. రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ నాయుడు, రెక్టార్ ఎన్‌టీకే నాయక్, ప్రిన్సిపాల్ సీవీ కృష్ణారెడ్డి,

సామాజిక తనిఖీ

సి.బెళగల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్‌డీఏ పీడీ వెంకటరమణయ్య, అడిషనల్ పీడీ మాధవిలత హాజరై మాట్లాడారు. రాష్ట్ర పరి శీలకుడు కోనయ్య, విజిలెన్స్ అధికారి లోకేశ్, ఎంపీడీవో రాణెమ్మ పాల్గొన్నారు.

ట్రేడ్ బకాయిలు చెల్లించకపోతే దుకాణాలు సీజ్

కర్నూలు న్యూసిటీ, జూలై 19(ఆంధ్రజ్యోతి): నగరంలో ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణదారులు తమ ట్రేడ్ లైసెన్సు బకాయిలను చెల్లించకపోతే దుకాణా లను సీజ్ చేస్తామని నగర పాలక శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు హెచ్చరిం చారు. శనివారం ఆయన ఖడక్‌పుర, అంబేద్కర్ కూడలి తదితర ప్రాంతాలలో ట్రేడ్ లైసెన్సు మొండి బకాయిల దుకాణదారులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థకు పన్ను కీలకమని, వాటిని దుకాణదారులు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు జిలానీ, మునిస్వామి, హుస్సేన్, లోకేశ్ పాల్గొన్నారు.

'జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు'

కర్నూలు కలెక్టరేట్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా పంచాయతీ శాఖ అధికారి నాగరాజు నాయుడుపై జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని జిల్లా వాల్మీకి నాయకులు కుబేరస్వామి, తలారి కృష్ణ నాయుడు అన్నారు. శనివారం వాల్మీకి బోయ సేవా సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాగరాజు నాయుడుపై జేసీ ప్రభాకర్‌రెడ్డి పరుష పద జాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, కుంపటి కృష్ణయ్య, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల బదిలీ

కర్నూలు న్యూసిటీ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేయాలని కమిషనర్ పి.విశ్వనాథ్ నిర్ణయించారు. ఈ మేరకు ఆ ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల విధుల నిర్లక్ష్యంతో పాటు ట్రేడ్ లైసెన్సు వసూళ్లలో నిర్లక్ష్యం వహించినందుకు వారిని శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా కాకుండా కార్యాలయంలో బదిలీ చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జిలానీ, యువరాజ్ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

రైతులకు మెరుగైన సేవలందించాలి: ఏడీఏ

కల్లూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): రైతు సేవాకేంద్రాల్లో ఏఈవో, ఎంపీఈవోలు అందుబాటులో ఉండి రైతులకు మెరుగైన సేవలందించాలని కర్నూలు వ్యవసాయ శాఖ ఏడీఏ సాలురెడ్డి ఆదేశించారు. శనివారం కల్లూరు వ్యవసాయ కార్యాలయంలో ఏవో విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ

సి.బెళగల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సి.బెళగల్‌లో పది రోజుల క్రితం మాలముని అనే యువకుడిని మాజీ సర్పంచ్ చిన్న మునెప్ప స్థల వివాదంలో కులం పేరుతో దూషించాడని స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. శనివారం కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్ పీర్లచావిడి దగ్గర విచారణ చేశారు. ఆయన వెంట ఎస్ఐ పరమేష్‌నాయక్, పోలీసులు ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం

విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి


విద్యుత్ భవన్‌లో మానవహారం నిర్వహిస్తున్న ఎస్ఈ, ఉద్యోగులు

కల్లూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దామని విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం.ఉమాపతి పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్ఈ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగు లు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఈ మాట్లాడుతూ ఆఫీసు ఆవరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈ పి.ఓబులేసు, అకౌంట్స్ ఆఫీసర్ చిన్నరాఘవులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

● పరిసరాల శుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా 21వ వార్డులోని భాష్యం స్కూల్‌లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం 20వ వార్డులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి చెత్తను తొలగించారు. కార్పొరేటర్ నాగలక్ష్మీరెడ్డి, పెరుగు పురు షోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.

● ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని టీడీపీ 21వ వార్డు ఇన్‌చార్జి చరణ్‌యాదవ్ అన్నారు. శనివారం 26వ వార్డు కృష్ణానగర్‌లో ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాయకులు అనిల్‌కుమార్, వెంకటస్వామి, సుంకన్న, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది రవి, చంద్రిక, కుసుమ పాల్గొన్నారు.

కర్నూలు న్యూసిటీ: కర్నూలు నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుదామని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగర పాలక కార్యాల యంలో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన-ప్లాస్టిక్ వ్యర్థాలకు పునరుత్పాదక వస్తువుల అందజేత కేంద్రాలను కమిషనర్ ప్రారంభించారు. అనంతరం సెల్ఫీ పాయింట్‌ను పరిశీలించి ఉద్యోగులతో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, ఆర్‌వో జునైద్ పాల్గొన్నారు.


వస్తువుల ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

● స్థానిక గుత్తిపెట్రోలు సమీపంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా కార్యాలయ మేనేజర్ అడ్డాకుల సుంకన్న అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు ఎనావత్ క్రైక, ఇమిడిశెట్టి గాయత్రి, చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి, జీఎస్టీ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు మెడికల్ కాలేజీలో ప్లాస్టిక్ పొల్యూషన్‌ని అంతం చేద్దాం అన్న నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. మట్టితో తయారు చేసిన టీ కప్పులతో అధ్యాపకులు, విద్యార్థులు జ్యూట్ బ్యాగ్‌లతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్లు సాయిసుధీర్, హరిచరణ్, రేణుకాదేవి, సింధియా శుభప్రద, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.అరుణ పాల్గొన్నారు.


రోగులకు అవగాహన కల్పిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్

● హాస్పిటల్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం క్యాజువాల్టీ ఎదుట సూపరింటెండెంట్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం న్యూడయోగ్నస్టిక్ బ్లాక్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం హాస్పిటల్‌లోని బాలాజీ క్యాం టీన్ నుంచి ర్యాలీ నిర్వమించారు. ఇన్‌చార్జి సివిల్ సర్జన్ ఆర్ఎంవో డాక్టర్ టీసీహెచ్ వెంకటరమణ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, అసిస్టెట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, ఏఆర్ఎంవో డా.సునీల్ ప్రశాంత్ పాల్గొన్నారు.

● జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో డా.పి.శాంతికళ ఆధ్వర్యంలో శనివారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో జిల్లా టీబీ ఆఫీసర్ డా.ఎల్.భాస్కర్, కార్యాలయ ఏవో కే.అరుణ, డీఐవో డా.నాగప్రసాద్‌బాబు, డీపీఎంవో డా.ఉమా, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డా.మహేశ్వర ప్రసాద్, ఎస్‌సీపీ నోడల్ ఆఫీసర్ డా.రఘు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు

కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక ఒకేషనల్ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ తెలిపారు. శనివారం కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్నకుమార్, వాణీ ప్రసన్న, రామకృష్ణ, మల్లికార్జున, కృష్ణమోహన్, విజయశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

డిపో లేదు.. బస్సు రాదు

• నిత్యం ప్రయాణికుల అవస్థలు • 1999లో పత్తికొండ డిపోను ప్రారంభించిన నాటి సీఎం చంద్రబాబు
• 2005లో డిపోను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం • 2016లో పునః ప్రారంభం, ఆదోని డిపోకు అనుసంధానం



పత్తికొండ శాటిలైట్ ఆర్టీసీ డిపో


బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

పత్తికొండ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండ ఆర్టీసీ డిపో మూసివేత దిశగా ముందుకు సాగుతోంది. 1999లో అప్పటి సీఎం చంద్రబాబు స్వయంగా ఈ డిపోను ప్రారంభించారు. అయితే 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అనంతరం అప్పటి సీఎం వైఎస్ నష్టాలు వస్తున్నాయన్న కారణంగా 2005లో డిపోను మూసివేయించారు. పత్తికొండ ప్రాంతం టీడీపీకి కంచుకోటగా ఉన్న కారణంతో లాభాలబాటలో ఉన డిపోను కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు మూసివేయించారన్న ఆరోపణలు ఉన్నాయి.

2016లో పునఃప్రారంభించిన కేఈ క్రిష్ణమూర్తి

రాష్ట్రంలో 2014లో టీడీపీ అధికారంలోకి రావడం, ఎమ్మెల్యేగా గెలిచిన కేఈ క్రిష్ణమూర్తి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆయన డిపోను 2016లో పునఃప్రారంభించారు. అయితే శాటిలైట్ డిపోగా మార్చి, ఆదోని డిపోకు అనుసంధానించారు. కాగా పూర్తిస్థాయి డిపోగా మారుస్తామని హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు.

అంతంత మాత్రంగానే బస్సులు

డిపోలో మొత్తం 26 బస్సులు మాత్రమే ఉన్నాయి. సూపర్‌లగ్జరీ-4, ఎక్స్‌ప్రెస్-1 కాగా, పల్లెవెలుగు-21 ఉన్నాయి. మరో 4 పల్లెవెలుగు అద్దె బస్సులు నడుపుతున్నారు. వీటిలో సూపర్‌లగ్జరీ సర్వీసులు 4 పత్తికొండ-హైదరాబాద్ రూట్‌లో తిరుగుతుండగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పత్తికొండ-కర్నూలు మార్గంలో తిప్పుతున్నారు. కాగా 2 పల్లెవెలుగు బస్సులు-2 మర్మమతుల కోసం కడపకు వెళ్లగా, మరో బస్సు కర్నూలులో మరమ్మతులు చేయించేందుకు వెళ్లింది.

కాలం చెల్లిన బస్సులే ఆధారం..

ఆర్టీసీ నిబంధనల ప్రకారం 4లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సు సర్వీసులను స్క్రాప్‌కింద పక్కన పెట్టేవారు. గత వైసీపీ ప్రభుత్వం నిబంధనలను సడలించి, బస్సులు ఎన్ని ఏళ్లు తిరిగినా స్క్రాప్ కిందకు రాకుండా నిబంధనలు మార్చారు. దీంతో కాలంచెల్లిన బస్సులు తరచుగా మొరాయించి, ఎక్కడో ఓ చోట ఆగిపోతున్నాయి. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ప్రభుత్వంతో మాట్లాడి పత్తికొండ డిపోను పూర్తి స్థాయి డిపోగా మార్పుచేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సాయంత్రం దాటితే నరకమే..

వివిధ ప్రాంతాల నుంచి పత్తికొండకు సాయంత్రం 6గంటలు దాటాక బస్సులు ఉండవని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తి, గుంతకల్, ఆదోనికి వెళ్లి తిరిగి సాయంత్రం రావాలంటే ఇబ్బందిగా ఉందని, ఆర్టీసీ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

నామ మాత్రపు సేవలు

పత్తికొండ నుంచి వివిధ ప్రాంతాలకు బస్సు సర్వీసులు అంతంత మాత్రంగానే ఉన్నట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కర్నూలు, గుంతకల్లు, ఆదోనికి సర్వీసులు నడుపుతున్నారు. అయితే గుత్తి, ఆలూరు ప్రాంతాలకు బస్సు సర్వీసులు లేవు. ఒక్కోసారి బస్సులు సిద్ధంగా ఉన్నా డ్రైవర్లు లేక సర్వీసులు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయి. సమయానికి బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

డిపోగా మారిస్తేనే ప్రయాణికుల కష్టాలు తీరుతాయి



పత్తికొండ ఆర్టీసీ డిపోగా మారిస్తేనే ప్రయాణికుల కష్టాలు తీరతాయి. ఇతర ప్రాంతాల నుంచి పత్తికొండకు రావాలటే ఇబ్బందులు తప్పడం లేదు. ఇక సాయంత్రం 6దాటితే బస్టాండ్లలో వేచి ఉండాలి. అర్ధరాత్రి దూరప్రాంతాల బస్సులు వస్తే నిలుచునే ప్రయాణించి పట్టణానికి రావాలి. అప్పటి డిప్యూటీ సీఎం కేఈ క్రిష్ణమూర్తి డిపోను పునఃప్రారంబించారు. ఆయన వారసుడిగా ఎమ్మెల్యే శ్యాంబాబు స్పందించి, పూర్తిస్థాయి డిపోగా మార్చాలని కోరుతున్నాం. **- శివ, ప్రయాణికుడు, పత్తికొండ**

ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

పత్తికొండను డిపోను పూర్తిస్థాయిగా మార్చే అంశం మా పరిధిలో లేదు. ఆర్టీసీ ప్రధాన కార్యాలయ అధికారులకే నిర్ణయాధికారం ఉంటుంది. **- శ్రీనివాసులు, ఆర్ఎం, కర్నూలు**

నేడు ఉచిత వైద్య శిబిరం

ఆదోని టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్కేడీ కాలనీ 3వ రోడ్డు సంస్కృతి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అవోపా అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్త శనివారం తెలిపారు. అవోపా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్)ఆధ్వర్యంలో వైద్యులు కంటి ఆపరేషన్లతో పాటు, రక్తనాళాల వైద్య పరీక్షలు చేస్తారన్నారు. సౌజన్యకర్త కాకుబాల్ నాగేష్ చేయూత ఇచ్చారని, వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

అక్రమ మద్యం ధ్వంసం

దేవనకొండ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): వివిధ కేసుల్లో స్వాధీనం చేసురేన్న అక్రమ, నకిలీ మద్యాన్ని శనివారం పోలీసులు ధ్వసం చేశారు. ఎక్సైజ్ డీఎస్పీ రామకృష్ణరెడ్డి, సీఐ వంశీనాథ్ ఆధ్వర్యంలో స్థానిక క్రాస్ రోడ్డు సమీపంలో ట్రాక్టర్ చేత ధ్వంసం చేయించారు. దీని విలువ దాదాపు రూ.3 లక్షలు ఉంటుందని, రెండేళ్ల నుంచి పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేశామన్నారు.


మద్యాన్ని ధ్వంసం చేస్తున్న ట్రాక్టర్

విద్యార్థి బస్సులు నడపాలి


డీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆదోని అగ్రికల్చర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాలలో చదివే ఆదోని విద్యార్థులకు విద్యార్థి బస్సును నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. శనివారం ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ రఫీకి వినతిపత్రం అందజేశారు. ఇక్కడి నుంచి రోజూ 150 మంది పైగా విద్యార్థులు వెళ్తున్నారని, బస్సులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. నాగరాజు, శశిధర్, నరసింహ, రవి, రాజు ఉన్నారు.

హామీల అమలు చంద్రబాబుకే సాధ్యం


తెర్నేకల్లులో కరపత్రాలు పంపిణీ చేస్తునన బొజ్జమ్మ

దేవనకొండ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు సీఎం చంద్రబాబుకే సాధ్యమని వాల్మీకి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొజ్జమ్మ, టీడీపీ కన్వీనర్ విజయ్, బడిగింజల రంగన్న, కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు. మండలంలోని తెర్నేకల్, కె.వెంకటాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించారు. వీరేష్, వెంకటస్వామిగౌడ్, బాటమీది వెంకప్ప, మధుసుదన్, నాగేష్, ఉచ్చీరప్ప, రాజశేఖర్ పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం, సారా స్వాధీనం

పత్తికొండ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎంఎం తండా, మద్దికెర గ్రామాల్లో సారా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సువర్ణలత శనివారం తెలిపారు. వివరాల మేరకు.. ఎక్సైజ్, కర్నూలు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసంచేసి, 5 లీటర్ల సారాను స్వాధీనంచేసుకున్నారు. అలాగే తుగ్గలి మండలం ఎల్లమ్మగుట్ట తండా, రోళ్లపాడు తండాల్లో సానా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎంఎం తండాలో సారా కలిగిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. రోళ్లపాడులో నాటు తయారుచేస్తున్న మరో ఇద్దరిపై కేసునమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ క్రిష్ణ, ఎక్సైజ్ ఎస్ఐ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం


ప్రజలతో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు, దేవేంద్రప్ప

ఆదోని, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. శనివారం శివశంకర్‌నగర్, మహాత్మాగాంధీ నగర్‌లో ఇంటింటికి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఉమాపతినాయుడు, దేవేంద్రప్ప, శ్రీకాంత్‌రెడ్డి, రంగస్వామినాయుడు, శ్రీనివాస్‌చౌదరి, బాబునాయుడు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

ఆదోని రూరల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రోగుల పట్ల నిర్లక్ష్యం వహించే వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం కార్యదర్శి లక్ష్మన్న డిమాండ్ చేశారు. శనివారం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రాయనగర్ వాసి ఆంజనేయులుకు సకాలంలో వైద్యం చేయకపోవడంతోనే మృతి చెందాడని ఆరోపించారు. అనంతరం సూపరింటెండెంట్ పద్మకుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఏడాది పాలనలోనే అభివృద్ధి

పత్తికొండ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలనలోనే ఎంతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శనివారం పట్టణంలోని పచ్చబంకు, బండిగేరి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేస్తూనే, సాగు, తాగు నీటి ప్రాజెక్టులద్వారా అన్ని ప్రాంతాలను సస్యశ్యామలంచేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. చక్కాగోపాలయ్య, బాస్కర్, హోటల్ ప్రకాష్, క్రిష్ణ, ఇబ్రహీం, మక్తుం తదితరులు ఉన్నారు.


మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

● స్వచ్ఛ పత్తికొండ సాధనకు బాధ్యతలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. స్వచ్ఛదివస్-స్వచ్ఛఆంధ్రలో బాగంగా శనివారం సంత మార్కెట్‌లో పర్యటించారు. రహదారిపై చెత్త వేయవద్దని, చెత్తడబ్బలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులు, దుకాణదారులకు సూచించారు. పరిశీలకుడు ఆదినారాయణ, పర్లశ్రీనివాసులు, వెంకటపతి, ప్రకాష్, శ్రీకాంత్‌చౌదరి, సర్పంచ్ కొమ్ముదీపిక, ఆర్డీవో భరత్‌నాయక్, ఎంపీడివో శ్రీదేవి, డిప్యూటీ ఎంపిడీవో నరసింహులు ఉన్నారు.

యూరియా కొరత లేదు

ఆదోని, జూలై 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని మదిరె సహకార సంఘం చైర్మన్ దామోదర్ చౌదరి, డైరెక్టర్ ముగ్దుంబాషా పేర్కొన్నారు. శనివారం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో యూరియాను పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారన్నారని, వారి మాటలను నమ్మవద్దన్నారు. నాయకులు వీరేష్, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


యూరియా పంపిణీ చేస్తున్న చైర్మన్

ప్లాస్టిక్ ఆరోగ్యానికి హానికరం

ఆదోని టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ఆరోగ్యానికి హానికరమని, తక్కువ సామర్థ్యం గల సింగిల్ యూస్డ్ కవర్లను వాడొద్దని మున్సిపల్ కమిషనర్ కష్ణ సూచించారు. శనివారం మునిసిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, కోట్ల సర్కిల్ వద్ద అవగాహన కల్పించారు. ప్రభుత్వం తక్కువ మైక్రాన్ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించిందన్నారు. హైల్త్ ఆఫీసర్ డా. సందీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణ

గనులను దోచేందుకే 'ఆపరేషన్ కగార్'

దేవనకొండ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): అటవీ ప్రాంతంలో ఉన్న 24 రకాల గనులను దొచుకునేందుకే కేంద్ర ప్రభుత్వం 'పరేషన్ కగార్' చేపట్టిన్నట్లు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు ఆరోపించారు. శనివారం స్థానిక ఆర్‌ఆర్ పంక్షన్ హాల్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ కేంద్రంలోని బీజేపీకే వత్తాసు పలుకుతున్నాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వాలపై ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బందెల ఓబయ్య, వెంకటేశ్వర్లు, మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పదవి మహిళలది.. పెత్తనం భర్తలది

హొళగుంద, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించినా క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదు. పేరుకు మాత్రమే మహిళలు ఉండగా సమావేశాలకు మాత్రం వారి భర్తలే వస్తున్నారు. మండలంలో మహిళా ఎంపీటీసీలు 10 మంది ఉండగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ నూర్జహాన్, జడ్పీ వైస్ చైర్మన్ బుజ్జమ్మ, నేరణికి ఎంపీటీసీ సంధ్యబాయి మాత్రమే హాజరయ్యారు. మిగతా 7 మంది మహిళల స్థానంలో వారి భర్తలు కనిపించారు. అలాగే 12 మంది మహిళా సర్పంచులు ఉండగా, ఏ ఒక్కరు హాజరుకాలేదు. ఎంపీడీవో విజయలలిత మాట్లాడుతూ పలుమార్లు హెచ్చరించామని, మరోసారి ఇతరులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీడీవో విజయలలిత మాట్లాడుతూ మసమావేశం ఆలస్యంగా ప్రారంభంకావడంపై చింతిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ నిజాముద్దీన్ సమావేశానికి హాజరు కాకపోవడంపై మండిపడ్డారు.


సమావేశానికి వచ్చిన మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం నడుం బిగించాలి

ఆదోని అగ్రికల్చర్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత సమాజం కోసం విద్యార్థులు నడుం బిగించాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డా.టిఎండీ సైపుల్లా, జంతుశాస్త్ర అధ్యాప కుడు డా.రంగనాథన్ సూచించారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పిం చారు. ప్లాస్టిక్ భూమిలో కలిసేందుకు వందల సంవత్సరాలు పడుతుందని, పర్యావరణాన్ని కలుషితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భరత్ షా, ఎన్ఎంఎస్ఎస్ అధికారులు జనార్దన్, వెంకటరామిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

టెంకాయల వేలం

ఆస్పరి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తంగరడోణ గ్రామం చింతలాముని, నల్లారెడ్డి దశమి ఉత్సవాల టెంకాయల వేలంను శనివారం నిర్వహించారు. ఆదోనికి చెందిన రాంబాబు రూ.2.70 లక్షలకు దక్కించుకున్నట్లు ధర్మకర్త పార్వతి, గ్రామపెద్దలు తెలిపారు.

పరిశుభ్రంగా ఉంచుదాం

వెల్దుర్తి టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు, వీధులను పరిశుభ్రంగా ఉంచుకుందామని వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనాథ్, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రాముడు పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పురస్కరిం చుకుని పంచాయతీ కార్యాలయం నుంచి పాతబస్టాండు తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.

తుగ్గలి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. శనివారం రాంపల్లెలో స్వచ్ఛ దివస్‌లో భాగంగా చెత్తను సంపద కేంద్రాలకు తరలించారు.

ఇన్‌చార్జి కార్యదర్శిగా రామాంజనేయులు

ఆలూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): మేజ ర్ గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా హాలహర్వి మండలం గూళ్యం పంచాయతీ గ్రేడ్-1 కార్యదర్శి రామాంజనేయులను నియమించారు. ఇక్కడ పనిచేసిన ప్రభా కర్‌రావు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై ప్యాపిలి మండలానికి వెళ్లిపోయారు.

ప్లాస్టిక్‌ను వాడొద్దు

మద్దికెర, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ప్లాస్టిక్‌ను వాడొద్దని ప్రభుత్వ వైద్యాధి కారులు శ్రీలక్ష్మి, రాగిణి సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్‌లో భాగంగా ప్లాస్టిక్ వాడకూడదంటూ ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్‌తో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ కవర్లలో ఆహార పదార్థాలు ఉంచితే రోగాలు వస్తాయన్నారు.నిరంజన్‌బాబు, అక్బర్‌బాషా విజయ్ తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ కవర్లను అమ్మితే చర్యలు

ఆదోని రూరల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) ప్లాస్టిక్ కవర్లను అమ్మితే చర్యలు తప్పవని డీఎల్‌డీవో బాలకృష్ణారెడ్డి హెచ్చరించారు. శనివారం మండిగిరి గ్రామ పంచాయతీ పరిధిలో దుకాణాలను తనిఖీలు చేపట్టారు. ప్లాస్టిక్ వాడడంతో ఆరోగ్యం దెబ్బతింటు ందని, మనం రోగాల బారిన పడతామని, నీటి వనరులు కలుషితమవుతాయన్నారు. డీఎల్‌పీవో తిమ్మక్క, కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

పరిష్కారమే ధ్యేయం

తుగ్గలి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ కార్యనిర్వహాకు కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి అన్నారు. శనివారం జొన్నగిరిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. బాలన్న, గురుస్వామి, మిద్దె వెంకటేశ్ యాదవ్, రవి యాదవ్ ఉన్నారు.


జొన్నగిరిలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు తుగ్గలి నాగేంద్ర

మతోన్మాదం నుంచి రక్షించుకోవాలి

ఆలూరు రూరల్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, ఆర్ఎస్ మతోన్మాదం నుంచి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఎం నాయకులు పి.ఎస్.రాధాకృష్ణ, ఎండీ అంజిబాబు పిలుపునిచ్చారు. శనివారం జ్యోతిబసు భవన్‌లో ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. మతోన్మాద శక్తులు లౌకితత్వంపై దాడి చేస్తున్నాయని, ప్రజల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. హామీలు అమలు చేయకుండా హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించి హిందూ మతోన్మాదం దేశవ్యాప్తంగా విస్తరించేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. నాయకులు కె.పి.నారాయణస్వామి, కృష్ణ, వెంకటేశ్వర షాకీర్, షైన పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు

ఆలూరు, జూలై 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోందని టీడీపీ నాయకు రాలు వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం మండలం లోని పెద్దహోతూరు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సును సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న వైకుంఠం జ్యోతి

చెత్తను పడేయొద్దు

మద్దికెర, జూలై 19 (ఆంధ్రజ్యోతి): చెత్తను కాలువల్లో, రోడ్డుపై పడేయొద్దని డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ పద్మావతి సూచంచారు. శనివారం బురుజుల గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. నీటి తొట్లను 15 రోజులకోసారి శుభ్రం చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి హరిక్రిష్ణ ఉన్నారు.

ఆలూరు రూరల్: ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో మద్దిలేటిస్వామి సూచించారు. శనివారం హులేబీడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వీరేష్, రాజన్న పాల్గొన్నారు.

చంద్రబాబుతో అభివృద్ధి

హొళగుంద, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబుతో అభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. శనివారం హొళగుంద బీసీ కాలనీ, బుడజంగాల కాలనీ, బస్టాండులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎల్ఎల్‌సీడీసీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివ ప్రసాద్రా, రాజా పొంపన్నగౌడ, రాజా గౌడ్, గిరిమల్లేష్ గౌడ్, విజయ్ పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న వీరభద్రగౌడ్

వాతావరణ మార్పులతో వ్యాధులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

● పగిడిరాయి వైద్యాధికారి మినాజ్



తుగ్గలి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని పగిడిరాయి ప్రభుత్వ వైద్యాధికారి మినాజ్ సూచించారు.

ప్రశ్న:ప్రసవాలు చేస్తున్నారా?

జవాబు: పగిడిరాయి వైద్యశాలలో సాధారణ ప్రసవాలు చేస్తున్నాం. సిజేరియన్ అవసరమైతే పత్తికొండ, గుత్తి వైద్యశాలకు రెఫర్ చేస్తున్నాం.

ప్రశ్న: దీర్ఘకాలిక రోగులకు చికత్స అందిస్తున్నారా?

జవాబు: ప్రతి వారం వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇస్తున్నాం. రోగులకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారా?

జవాబు: వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాదులు వ్యాప్తి చెందుతాయి. వైద్య సిబ్బంది ప్రతి రోజు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రశ్న: వైద్యశాలలో మందులు ఉన్నాయా?

జవాబు: జ్వరం, దగ్గు, షుగర్, బీపీ మాత్రలతో పాటు కుక్క కాటు, పాము కాటుకు కూడా ఆసుపత్రిలో మందులు ఉన్నాయి.

ప్రశ్న: పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది ఉన్నారా?

జవాబు: వైద్యసిబ్బంది అందుబాటులో ఉన్నారు. అయితే ఒకే వైద్యుడు ఉండటంతో ఇబ్బంది ఉంది.

ప్రశ్న: 104, 108 సేవలు అందిస్తురా?

జవాబు: పీహెచ్‌సీ పరిధిలో 23 గ్రామాలు ఉన్నాయి. 104, 108 సేవలు అందుబాటులో ఉన్నాయి. 104 వాహనం ద్వారా గ్రామాల్లో పర్యటించి అక్కడే వైద్య పరీక్షలు చేసి, మందులు ఇస్తున్నాం. 108 వాహనం కూడా అత్యవసర రోగులకు అందుబాటులో ఉంది.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



అగసలదిన్నెలో పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

కౌతాళం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా బుడుములదొడ్డి, ఎరిగేరి పులిగట్టు, అగసలదిన్నె ఆంజనేయస్వామి దేవాలయాల్లో అర్చకులు తెల్లవారుజామునే స్వాముల వారి మూలవిరాట్‌కు శుద్ధజలాలతో అభిషేకించి ప్రత్యేక ఫలపుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. బుడుములదొడ్డి ఆంజనేయస్వామికి పలికే దేవుడిగా పేరు ఉండటంతో ఈ దేవాలయంలో ఆకు పూజకు ప్రత్యేకత ఉంది. భక్తులకు దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రెండిళ్లలో బంగారు చోరీ

ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న ఎస్ కుమారస్వామి (55) ఇంట్లో దొంగతనం జరిగింది. గాంధీనగర్‌లో నివాసముంటున్న కుమారస్వామి వృద్ధాప్య వయస్సు రీత్యా తనను చూసుకోవడానికి కేర్ టేకర్‌గా చరణ్ సాయిని గత కొంత కాలం నుంచి నియమించుకున్నాడు. ఈ నెల 18వ తేదిన చరణ్ సాయి రూ 6,90,000 గల విలువైన 7 తులాల బంగారు ఆభరణాలను దొంగలించాడని తెలుసుకున్న ఇంటి యజమాని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలాగే పట్టణంలోని శివన్న నగర్‌లో నివాసం ఉంటున్న పార్వతి (50) ఇంట్లో దొంగతనం జరిగింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు శివన్న నగర్‌లో నివాసం ఉంటున్న నాగలి పార్వతి తన కొడుకు, కోడలిని చూడటానికి 10వ తేదీన ఇంటికి తాళం వేసి కర్నూలుకు వెళ్లింది. 17వ తేదీన వచ్చి చూస్తే తాళం పగలగొట్టి బీరువాలోని ఉన్న రెండు తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని, ఫిర్యాది తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు చేపట్టామన్నారు.

ఇది రైతుల ప్రభుత్వం



జల హారతి ఇస్తున్న అధికారులు

పెద్దకడుబూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఇది రైతుల ప్రభుత్వమని డబ్ల్యూఏ అధ్యక్షుడు సత్యన్నగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని హెచ్.మురవణి గంగవరం డిస్ట్రిబ్యూషన్ కాలువకు ఎల్లెల్సీ అధికారులు పాండురంగయ్య, డివిజనల్ ఇంజనీర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో జలహారతి ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్లెల్సీ జేఈ పరమేష్, వర్క్ఇన్‌స్పెక్టర్ సయ్యద్‌బాబు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం



కారంచేడు బాధితులకు నివాళి అర్పిస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలను చేపడుదామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక కుర్ని కల్యాణమండపంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా కమిటీ సభ్యుడు రాజు అధ్యక్షత వహించగా సీపీఐ (ఎంఎల్) న్యూడేమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసాద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర, ఏఐసిసి రాష్ట్ర కార్యదర్శి మల్లెల అల్ఫ్రెడ్ రాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దేవసహాయం, పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మణి మాట్లాడుతూ కారంచేడు నరమేధానికి 40 ఏళ్లు అయిన సందర్భంగా అందులో మరణించిన దళితులకు నివాళులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడేమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ప్రసాద్, వెంకప్ప, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి మహేంద్ర, జిల్లా నాయకులు పంపన్న గౌడ్, ఆనంద్ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ కార్మికులలో పనిచేస్తూ మృతి చెందిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలని, గ్రాట్యుటీ, పెన్షన్‌లు ఇవ్వాలని 21వ తేదీన చేపట్టబోయే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఖాజా, బాషా, ఆరీఫ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం ప్రాణాంతకం



ఎమ్మిగనూరు టౌన్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్



నందవరం స్టేషన్‌ను శుభ్ర పరుస్తున్న ఎస్ఐ, సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం వల్ల మానవ జీవనానికి ప్రాణాంతకమైనదని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో డీఈ నీరజ, ఏఈ మదన్, శరత్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నందవరం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ఐ కేశవ తెలిపారు. శనివారం స్వచ్ఛ భారత్‌లో భాగంగా నందవరం పోలీస్‌స్టేషన్‌ను పరిసర ప్రదేశాలను శుభ్ర పరిచారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు పాల్గొన్నారు.

మంత్రాలయం: భావితరాలకు ఉన్నత భవిష్యత్ ఇచ్చేందుకు ప్లాస్టిక్‌రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం అందరి బాధ్యతగా తీసుకోవాలని తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నూర్జహాను, ఎంఈవో మైనుద్దీన్‌లు అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ నరసన్న గౌడు, భీమేష్, ప్రసంగీ, శాంతిరాజు, మారెప్ప, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రాలయంలో ర్యాలీలో మాట్లాడుతున్న తహసీల్దార్

దళిత సర్పంచ్‌ను అవమానించడం తగదు



మాట్లాడుతున్న దళిత, టీడీపీ నాయకులు

కౌతాళం, జూలై 19(ఆంధ్రజ్యోతి): గ్రామ మొదటి పౌరురాలు అయిన సర్పంచ్ దళితురాలు అయినందునే, మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి టీడీపీ సర్పంచ్‌కు కనీసం సమాచారం ఇవ్వకుండా గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారని, ఇది దళితులను అవమానించడమేనని గ్రామ సర్పంచ్ రాధమ్మ, దళిత నాయకులు సురేంద్ర, హరిజన జయప్పలు అన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి శుక్రవారం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే గ్రామంలో టీడీపీ కోసం 15-20 సంవత్సరాలుగా కష్టపడి ప్రతి పక్షంలో కేసులు పెట్టించుకుని పార్టీ అభివృద్ధికి పాటుపడి ఆర్థికంగా నష్టపోయిన సీనియర్ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడ ఏమిటనీ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, బీసీ కార్యదర్శి కురుగోడు, బూత్ ఇంచార్జీలు నరసింహులు, సురేంద్ర, ప్రకాష్, గట్టూరి నరసింహులు, అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల ముందున్న నీరు బయటకు మళ్లింపు



దొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాల ముందు ఉన్న నీటిని మోటారుతో తొలగిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోసిగి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): చిన్న పాటి వర్షానికే ప్రభుత్వ పాఠశాలల మైదానాలు చెరువు కుంటల్లా మారి విద్యార్థులు, రోడ్డుపై వెళ్లే చిన్నభోంపల్లి, పెద్దభోంపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. శనివారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో చెరువుకుంటలా పాఠశాల మైదానం. అను ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి, డి.బెళగల్ సర్పంచ్ మాల పద్మమ్మ, రామయ్య, దొడ్డి గ్రామంలోనే పాఠశాల ప్రధానో రోడ్డుపై చెరువకుంటలా ఉన్న వర్షం నీటిని మోటారు సాయంతో ఆ నీటిని బయటకు మళ్లించారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు,, పెద్దభోంపల్లి, చిన్నభోంపల్లి గ్రామాల ప్రజలు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రజ్యోతి కథనంతో ఒక్కరోజులోనే సమస్య పరిష్కారమైందని గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఇక ఇంటి నుంచే తపాలా సేవలు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0 తో అనేక రకాల సేవలను ఇంటిలో నుంచే సెల్ ఫోన్ ద్వారా పొందవచ్చని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ఈ నెల 22వ తేదీన ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలోని దాదాపు 90 పోస్ట్ ఆఫీస్‌లలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను ప్రారంభిస్తున్నందు వలన 21వ తేదిన ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిదిలోని సబ్ పోస్ట్ ఆఫీసులలో మరియు 71 బ్రాంచ్‌లో ఎలాంటి లావాదేవిలు నిర్వహించబడవు అని ఇది మా విలువైన కస్టమర్లు దీనిని గుర్తించాలని అన్నారు. కస్టమర్ల పోస్టల్ అభివృద్ధికి సహకరించాలని, మేరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, కస్టమర్లకు తిరిగి యధావిధిగా 23వ తేదిన సేవలు కొనసాగిస్తామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఎమ్మిగనూరు రూరల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్ల గ్రామంలో టీడీపీ కార్యకర్త ఏసేపు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ గ్రామాధ్యక్షుడు కొండన్నగౌడ్ గ్రామ టీడీపీ నాయకులు రామలింగడు, నన్నగౌడ్, మోహన్, విజయ్‌లు బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

ప్రభుత్వం విఫలం

కౌతాళం, జూలై 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని సీపీఎం మండల కన్వీనర్ ఈరన్న, సీనియర్ నాయకులు మల్లయ్యలు అన్నారు. మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో శనివారం నియోజకవర్గ స్థాయి సీపీఎం నాయకులకు, సానుభూతిపరులకు రాజకీయ శిక్షణ తరగతులను మండల కన్వీనర్ ఈరన్న అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తిక్కన్న, రాముడు, చిన్నమారయ్య, ఉలిగప్ప, పాలోన్నారు.

స్వర్ణ రథంపై ప్రహ్లాదరాయలు



స్వర్ణ రథానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, జూలై 19(ఆంధ్రజ్యోతి): శ్రీమఠంలో ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయలు స్వర్ణ రథంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. శనివారం ఆషాఢ మాస నవమి శుభదినంను పురస్కరించుకుని శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి క్షీరాభిషేకం, విశేష పంచా మృతాభిషేకం చేసి వెండి, బంగారు, పట్టు వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించారు. పూర్ణబోధ పూజ మందిరంలో మూలరాములు, జయరాములు, దిగ్విజయరాములకు కనకాభిషేకం చేశారు.

పరశురాముడికి రెండు కేజీల వెండితో ముఖ కవచం

శ్రీమఠంలో వెలసిన గ్రామ దేవత మంచాలమ్మ పక్కనే ఉన్న పరశురాముడికి రెండు కేజీల వెండితో తయారు చేసిన ముఖ కవచాన్ని మంచాలమ్మ ఆలయ పూజారులు విరాళంగా ఇచ్చారు. శనివారం రాజశేఖర్‌గౌడు, నీలకంఠ గౌడు, నాగరాజు గౌడులు ఒక కేజీ వెండి, అయ్యన్న గౌడు ఒక కేజీ వెండితో, మూలింటి రాఘవేంద్రగౌడు విరాళం ఇచ్చిన వెండితో ఆలయంలో ప్రత్యేక శిల్పి కళాకారులతో రెండు అడుగుల ఎత్తు, ఒక అడుగు వెడల్పుతో సుందరందంగా పరుశురాముడి ముఖ కవచాన్ని తీర్చిదిద్దారు. ఈ వెండి ముఖ కవచాన్ని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులకు బహూకరించారు.

'అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి'



నారా లోకేశ్‌కు సమస్యను విన్నవిస్తున్న కడిమెట్ల సూర్యనారాయణరెడ్డి

ఎమ్మిగనూరు రూరల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో తనపై అక్రమంగా కేసులు పెట్టారని, వాటిని ఎత్తివేయాలని కడిమెట్ల గ్రామానికి చెందిన సూర్యనారాయణరెడ్డి కోరారు. శనివారం విజయవాడలోని మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి తన సమస్యలను విన్నవించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో తనపై అక్రమ కేసులు మర్డర్ కేసును నమోదు చేయించి ఇబ్బందులకు గురిచేశారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని తనకు అన్యాయం చేశారని, పూర్తి స్థాయిలో విచారించి తనపై పెట్టిన కేసులను ఎత్తివేయించి తన భూములను రెడ్‌మార్కు నుంచి తొలగించాలని తనకు న్యాయం చేయాలని మంత్రి నారా లోకేశ్‌ను కోరినట్లు తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయాలి



అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న సీడీపీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఎమ్మిగనూరు అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధనమ్మ, శైలజ, సీఐటీయూ మండల కార్యదర్శి రాముడులు పిలుపునిచ్చారు. శనివారం ఐసీడీఎస్ కార్యాలయం అధికారిణికి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం 21న చేపట్టే ధర్నాలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అరుణ, నాగలక్ష్మి, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఎమ్మిగనూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): పార్టీ పదవులకు ఎంపికైన నాయకులు క్షేత్రస్థాయిలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆపార్టీ ఎమ్మిగనూరు ఇన్‌చార్జీ బుట్టా రేణుక అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పట్టణ రైతు విభాగం అధ్యక్షులుగా ఎంపికైన శ్రీధర్‌రెడ్డి పార్టీ ఇన్‌చార్జీ బుట్టా రేణుక, ఆమె భర్త బుట్టా నీలకంఠ, కుమారుడు ప్రతూల్‌ను నాయకులు, కార్యకర్తలతో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు నజీర్, బాబాఖాన్‌లు పాల్గొన్నారు.

గోనెగండ్ల: నాలుగు సార్లు సీఎం అయిన చంద్రబాబు ప్రతి సారి ప్రజలను మోసం చేసి, అబద్దాలు చెప్పి సీఎం అవుతున్నాడని మాజీ ఎంపీ, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బుట్టారేణుక అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠ, మాజీ ఎంపీపీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, వైసీపీ బిజినెస్ వింగ్ ప్రధానకార్యదర్శి ప్రమోద్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బందేనవాజ్, నగేష్, నజీర్‌హమ్మద్, మురళినాయుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే బీవీ



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బీవీ, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఎమ్మిగనూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కొంతమంది నిజమైన లబ్ధిదారులకు కొన్ని కారణాల వల్ల అందకుండా పోతున్నాయని, అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో కలిసి సంక్షేమపథకాల అమలు, రెవెన్యూ సమస్యలు, టెక్స్‌టైల్ పార్కుపై ఎమ్మిగనూరు, నందవరం, గోనేగండ్ల తహసీల్దార్‌లు, వైడబ్ల్యూసీఎస్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు శేషఫణి, శ్రీనివాసులు, రాజేశ్వరి, వైడబ్ల్యూసీఎస్ సెక్రటరీ అప్పాజీలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి



బోడబండ గ్రామంలో అభివృద్ధి పనులను తెలియజేస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్, టీడీపీ మండల కన్వీనర్

ఎమ్మిగనూరు రూరల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అమలు చేసి చూపామని మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, టీడీపీ మండల కన్వీనర్ కె.టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బోడబండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు, సురేష్, వెంకటరాముడు, జగదీష్‌కొండన్న, నరసన్నగౌడ్, పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర యువనాయకులు రామకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మేకడోణ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ఏసేపు, సొసైటీ చైర్మన్‌లు ఆంజినేయులు, నరసప్ప, మల్లికార్జున, బొగ్గుల నరసన్న, తిక్కన్న పాల్గొన్నారు

కోసిగి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని మంత్రాలయం టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దభోంపల్లి, దుద్ది గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్లబండ సహకార సంఘం చైర్మన్ నాడిగేని అయ్యన్న, టీడీపీ మండల కన్వీనర్ జ్ఞానేష్, జనార్దన్, హనుమంతు, నరసింహులు, రంగారెడ్డి, బసవ, గోపాల్ తదితరులు ఉన్నారు.

మంత్రాలయం: రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని మంచాల సింగిల్ విండో డైరెక్టర్ చాపల నాగేష్ అన్నారు. శనివారం చెట్నహళ్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు ఇంటింటకి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, నాగరాజు, నరసింహులు, వీరేష్, నల్లన్న, గురు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించండి

మంత్రాలయం, జూలై 19 (ఆంధ్రజ్యోతి):విద్యుత్ బిల్లులను ఫోన్ పే ద్వారా క్యూఆర్ కోడ్‌కు స్కాన్‌చేసి విద్యుత్ బిల్లులను చెల్లించే అవకాశం కల్పించినట్లు ట్రాన్స్‌కో ఏఈ గోవిందు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ ఇంటికి వాడిన కరెంటును డిమాండ్ నోటీసులోనే అదనంగా క్యూఆర్ కోడ్ ముద్రించబడి ఉంటుందని, ఫోన్ పే ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి బిల్లులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు



118వ వార్షికోత్సవం నిర్వహిస్తున్న అధికారులు

మంత్రాలయం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ మురళి కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ కమల్‌బాషా, హెడ్ క్యాషియర్ భరత్‌కుమార్ అన్నారు. శనివారం మంత్రాలయం బ్యాంక్ ఆఫ్ బరోడాలో 118వ వార్షికోత్సవ వేడుకలను ఖాతాదారులు, ఉద్యోగులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముందుగా రాఘవేంద్రస్వామి, బ్యాంక్ ఫౌండర్ చిత్రపటాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ గోవిందు, కర్ణాటక బ్యాంకు మేనేజర్ కార్తిక్, అసిస్టెంట్ మేనేజర్ ప్రమోద్ కులకర్ణి, గోపాల్, ఐడీఆర్ రఘు, వీకేసీ ప్రహ్లాదాచార్, బ్యాంకు సిబ్బంది కేఎస్ అశ్విని, విజయ మాధవి, కిరణ్ కుమార్, గోల్డ్ అప్రైజర్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంకులు శుభ్రం

పెద్దకడుబూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో తాగునీటి ట్యాంకులను సర్పంచ్ చంద్రశేఖర్ శనివారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రారంభం అవుతున్నాయని ప్రతి ఒక్కరు నీటిని కాచి వడబోసి తాగాలన్నారు. గ్రామంలోని ప్రజలకు శుభ్రమైన తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండ చూసుకోవాలన్నారు. నీరు నిలిస్తే దోమలు ప్రబలి రోగాలు వ్యాప్తి చెందుతాయన్నారు.